## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

పామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా నూతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు · మండల · నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 82 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శుక్రవారం 1 నవంబర్ 2025 పేజీలు 8 వెల 5.00




# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్
- సిఎం రేవంత్, మంత్రులు తదితరుల హాజరు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 31 : తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలియచేశారు. మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఏ శాఖను కేటాయిస్తారు అనే అంశంపై క్లారిటీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15

2లో

# చరిత్ర సృష్టిద్దాం రండి



- పటేల్ భారత్ చరిత్ర సృష్టించారు
- జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ


(ఆకాంక్ష న్యూస్)

గాంధీనగర్, అక్టోబర్ 31 : చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారని, అందుకే ఆయన దేశాన్ని ఏకం చేశారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని మోడీ కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు.స్వాతంత్య్రం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శనికత అత్యంత ముఖ్యమైంది. దానిని మేం సమర్థిస్తాం అని అన్నారు. స్వాతంత్య్ర, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్‌ను జరుపుకొంటున్నాం. భారతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది. విభజన శక్తులకు దూరంగా ఉండాలి. దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించింది. నక్సల్స్ ఏరివేత కోసం ఎన్నో ఆపరేషన్స్ చేశాం. నక్సలిజం మూలాలను

2లో

# అధికారుల్లో సమన్వయ లోపం

- వరంగల్ వరదల్లో స్పష్టంగా కనిపించింది
- ఇలాగే వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- మొంథా తుఫాన్‌తో 12జిల్లాల్లో ప్రభావం
- పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు
- మృతి చెందిన వారికి 5లక్షల రిహారం
- ఎకరా పంట నష్టానికి 50వేలు చెల్లింపు
- ఇసుకమేటలు తొలగించేందుకు ప్రణాళికలు
- వరంగల్ వరద ప్రాంతాల్లో సిఎం ఏరియల్ సర్వే
- కలెక్టరేట్‌లో అధికారులతో రేవంత్ సమీక్ష



(ఆకాంక్ష న్యూస్)

హనుమకొండ, అక్టోబర్ 31 : 'మొంథా' తుపాను ప్రభావంతో తెలంగాణలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలన్నారు. అన్ని నివేదికలు సమీకరించి నిర్ణీత విధానంలో కేంద్రానికి నివేదించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో వరదలపై సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు వెనుకాడబోమని

2లో

## రెండేళ్లలోనే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్

- నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి రాక
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 31 : రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ లో పలువురు ఎంఐఎం నాయకులకు కండువా కప్పి గులాబీ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు.

2లో

## తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్
- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 31 : తెలంగాణలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఈ పరీక్షలు జరగనున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమై ఫిబ్రవరి 21వ తేదీ నాటికి పూర్తవుతాయని పేర్కొంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది.

2లో

# ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- రూ.1,031 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల
- నిధుల విడుదల చేస్తూ డిప్యూటి సిఎం భట్టి ఆదేశం



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 31 :తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబురు అందించింది. ఉద్యోగుల బకాయిలతోపాటు పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించిన అక్టోబర్ నెల పెండింగ్ బిల్లులు సుమారు రూ.1,031 కోట్లను విడుదల చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు ఏక కాలంలో నిధులను విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శుక్రవారం ఆర్థిక శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బకాయిలను కాంగ్రెస్ సర్కార్

2లో



## వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ఎకరాకు 50వేల పరిహారం ఇవ్వాలి
- కల్వల మత్తడిని పరిశీలించిన కవిత

(ఆకాంక్ష న్యూస్)

కరీంనగర్, అక్టోబర్ 31 : తెలంగాణలో భారీ వర్షాలకు పంటనష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ. 10 వేలు కాకుండా.. ఎకరాకు రూ. 50 వేలు పరిహారం

2లో

# తెలంగాణలో సోలార్ విద్యుత్‌కు నైవేలీ పెట్టుబడులు

- 10వేల కోట్లతో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అంగీకారం
- భూములు కేటాయించి సహకరించాలని ప్రభుత్వానికి సూచన
- డిస్కమ్‌లను నష్టాల ఊబిలోకి నెడుతున్న తెలంగాణ ప్రభుత్వం
- కెసిఆర్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందని కిషన్ రెడ్డి విమర్శలు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 31 : నైవేలీ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ తెలంగాణలో రూ.10,000 కోట్ల పెట్టుబడులతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించి, ఈ పెట్టుబడులకు సహకరించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ సంవత్సరానికి సగటున 9.8 శాతం పెరుగుతోంది. 2030 నాటికి రాష్ట్రానికి 33,773 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని చెప్పారు. అయితే, రాష్ట్రంలోని డిస్కంలు (విద్యుత్ పంపిణీ సంస్థలు), పవర్ ప్రొడక్షన్ యూనిట్లు తీవ్ర నష్టాల్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టిందని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో కొనసాగుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు రూ.30,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కంపెనీకి రూ.42,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్లే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగరేణి కార్మికులకు న్యాయం చేయాలంటే ప్రభుత్వం వెంటనే చెల్లింపులు ప్రారంభించాలని కోరారు. రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆమన మాట్లాడుతూ.. దేశంలో ప్రస్తుతం రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 500 గిగావాట్ల ఉత్పత్తిలో 74 శాతం థర్మల్ పవర్ స్టేషన్ల ద్వారా ఉత్పత్తి అవుతోందని చెప్పారు. ప్రస్తుతం విద్యుత్ కేంద్రాల వద్ద 22 రోజులకు

2లో

# ఓట్లడగడానికి వస్తే కర్రుకాల్చి వాతపెట్టండి



- పదేళ్లుగా బిఆర్ఎస్, బిజెపి ఏం చేశాయో నిలదీయండి
- ఎందుకు అభివృద్ధి చేయలేదో గట్టిగా అడగండి
- నవీన్ యాదవ్ గెలిస్తే..అజారుద్దీన్ కూడా మీ వెంట ఉంటాడు
- జూబ్లీహిల్స్ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 31 : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెహమత్ నగర్‌లోని పీజేఆర్ విగ్రహం వద్ద నుంచి సీఎం రోడ్‌షోలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా

2లో

# అధికారుల్లో సమన్వయ లోపం

మొదటిపేజీ తరువాయి

హెచ్చరించారు. ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అందించాల్సిన ఆర్థిక సాయంపై గతంలో ఇచ్చిన జీవో ప్రకారం.. తాజా వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్లు మునిగిన వారికి రూ.15వేల చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎకరా పంట నష్టానికి రూ.10వేలు చొప్పున, ఆవులు, గేదెలు మృత్యువాత పడితే రూ.50వేలు, మేకలు, గొర్రెలకు రూ.5వేలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం రేవంత్ సమ్మయ్య నగర్, పోతన నగర్, రంగంపేటలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించనున్నట్లు ప్రకటించారు. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 15 వేలు అందించనున్నట్లు ప్రకటించారు. పంట నష్టం అంచనా వేయాలని.. పంట నష్టం అంచనాలో ప్రజా ప్రతినిధులను తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపితే ఊరుకోమని అన్నారు. పేరుకుపోయిన చెత్తనంతా క్లియర్ చేయాలని.. ఓరుగల్లును త్వరగా పునరుద్ధరించాలని సీఎం రేవంత్ అన్నారు. నాలాలపై అక్రమ నిర్మాణాలు గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. అన్ని శాఖలతో సమన్వయంగా ముందుకెళ్లాలని.. కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని అన్నారు. బాగా దెబ్బతిన్న ఇందిరమ్మ ఇండ్లకు స్పెషల్ కోటా కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్ నగరంలో చెరువులు నాళాల కబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వదలొద్దని హెచ్చరించారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై ఇరిగేషన్ శాఖ సంసిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. చెరువుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోపై లెక్కలు పక్కాగా ఉండాలని ఆదేశించారు.నాళాల కబ్జాపై ఉక్కు పాదం మోపాలని వార్నింగ్ ఇచ్చారు. ఒక్కరితో వందల మంది ఆగం కావద్దని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక ప్రణాళిక ఉండాలని ఆజ్ఞాపించారు. ఇసుక మేటలు వేసిన పొలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు చేయాలని సూచించారు. ఇండ్లు కోల్పోయిన వాళ్ల లిస్ట్ సిద్ధం చేసి ఇండ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంతోనే ముంపు తీవ్రత పెరిగిందని చెప్పుకొచ్చారు. మరోసారి ఇలాంటి ఘటన జరగకుండా చూసుకోవాలని, వరద ప్రభావంపై పూర్తి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విజిట్ చేయాలని హుకుం జారీ చేశారు. మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, పశు సంపద నష్టంపై నివేదికలు తెప్పించాలని ఆజ్ఞాపించారు. తుఫానుకు దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని ఆదేశించారు. క్లౌడ్ బరస్ట్‌లు భవిష్యత్‌లోనూ వస్తాయని తెలిపారు. వర్ష ప్రభావిత సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర నిధులు కూడా తెచ్చుకుందామని తెలిపారు. గతంలో కేంద్ర నిధులు వాడుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఇండ్లు, పంటలు, పశువుల నష్టంపై పూర్తి నివేదిక కావాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆజ్ఞాపించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతి ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సిఎం వెంట మంత్రి పొంగులేటి, మేయర్ గుండుసుధారాణి తదితరులు ఉన్నారు.

# ఓట్లడగడానికి వస్తే కర్రుకాల్చి వాతపెట్టండి

మొదటిపేజీ తరువాయి

ఎగురవేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. రాజకీయల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయి. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలి. అలా చేయకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందన్నారు.కాబట్టి సెంటిమెంట్‌కు తావులేదని, జూబ్లీహిల్స్ అభివృద్ధిని కాంక్షించే వ్యక్తిని గెలిపించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే ఇద్దరు మంత్రులుగా నవీన్‌కు తోడుగా అజారుద్దీన్ కూడా మీ వెంట నడుస్తారని అన్నారు. మీకు ఏ సమస్య ఉన్నా చెప్పడానికి, పరిష్కరించడానికి వీరు పనిచేస్తారని అన్నారు. జూబ్లీహిల్ అభివృద్ధిని గత పదేళ్లుగా ఎందుకు పట్టించుకోలేదో బిఆర్ఎస్ చెప్పాలన్నారు. ప్రపంచమంతా జూబ్లీహిల్స గురించి తెలుసు..కానీ ఇక్కడ సమస్యలపై గతంలో మంత్రిగా ఉన్న కెటిఆర్ ఎందుకు పట్టించుకోలేదో అడగాలన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బిజెపి నుంచి ఉననా బుడ్డ పైస కూడా తీసుకుని రాలేదన్నారు. వారు ఓట్లకోసం వస్తే సరాతం కాల్చి వాతలు పెట్టాలన్నారు. సెంటిమెంట్ పేరుతో ఆశీర్వదించాలని భారత రాష్ట్రసమితి ముందుకొచ్చింది. పీజేఆర్ అకాల మరణం చెందితే ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేశారు. ఆనాడు పీజేఆర్ గౌరవార్థం రాజకీయ వైరుధ్యాన్ని చంద్రబాబు పక్కనపెట్టారు. ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేయడానికి చంద్రబాబు సహకరించారు. కానీ, పీజేఆర్ కుటుంబంపై పోటీకి భారత రాష్ట్రసమితి అభ్యర్థిని నిలబెట్టింది. దుష్ట సంప్రదాయాన్ని తీసుకొచ్చింది భారత రాష్ట్రసమితి నేతలు కాదా..? అని రేవంత్ మండిపడ్డారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సచ్చిపోయి బీజేపీని గెలిపించిందని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు బీజేపీకి ఓటేసి తెలంగాణలో 8 మంది ఎంపీలను గెలిపించారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని.. ఆ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణకు ఒక్క పైసా అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణ, జూబ్లీహిల్స్‌కు ఏం చేశారని బీజేపీ నేతలు ఇక్కడికి వచ్చి ఓట్లు అడుగుతారని నిలదీశారు. వెంగళరావు నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా సీఎం రేవంత్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామనే నమ్మకం ఉందన్నారు. రాజకీయాల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయని.. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చన్నారు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలని.. మనకోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందని అన్నారు. పీజేఆర్ కుటుంబపైనే అభ్యర్థిని నిలబెట్టిన బీఆర్ఎస్ కు ఇప్పుడు సానుభూతి ఓట్లు అడిగే హక్కు ఉందా..? అని రేవంత్ ప్రశ్నించారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ సానుభూతి ముసుగులో గెలవాలని చూసిందని.. కానీ శ్రీగణేశ్ తోనే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యమని ప్రజలు అతడికి పట్టం కట్టారని అన్నారు. నాకు కుడి భుజంగా నవీన్ గెలుపును ఇవ్వండి.. అభివృద్ధి నేను చూపిస్తానన్నారు. రాబోయే 40 ఏళ్లు మీకు నవీన్ అండగా ఉంటాడని.. అతడిని భారీ మెజారిటీతో గెలిపియ్యండని విజ్ఞప్తి చేశారు. ఓట్ల కోసం బీఆర్ఎస్ నేతలు వస్తే కర్రుకాల్చి వాత పెట్టండని అన్నారు. సిఎం వెంట మంత్రి అజారుద్దీన్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి

దశలవారీగా క్లియర్ చేస్తూ వస్తోంది. అందులో భాగంగా అక్టోబర్ నెలకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.712 కోట్లను విడుదల చేశారు. రూ.10లక్షల లోపు పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేయాలన్న సర్కార్ నిర్ణయంలో భాగంగా పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించి 46,956 బిల్లుల తాలూకు రూ.320 కోట్లను డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు అధికారులు రిలీజ్ చేశారు. రోడ్లు, భవనాల శాఖకు చెందిన రూ.10లక్షల లోపు విలువగల 3,610 బిల్లుల మొత్తం సుమారు రూ.95కోట్లను ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్, గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించిన 43,364 బిల్లుల మొత్తం రూ.225 కోట్లనూ అధికారులు రిలీజ్ చేశారు.

# వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మొదటిపేజీ తరువాయి



ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కరీం నగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కొట్టుకుపోయిన కల్వల మత్తడిని శుక్రవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. కల్వల మత్తడి కొట్టుకుపోయి 3 ఏళ్ళు అవుతోందని.. దీని రిపేర్ కోసం గత ప్రభుత్వమే రూ. 70 కోట్లు విడుదల చేస్తూ జీవో ఇచ్చిందని, కానీ తర్వాత ప్రభుత్వం మారటంతో పనులు జరగటం లేదన్నారు. ఈ మత్తడిని రిపేర్ చేయించాలని హుజూరాబాద్, మానకొండూరు నియోజకవర్గ ఇద్దరు ఎమ్మెల్యేలను కోరుతున్నట్లు తెలిపారు. 6 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్ట్‌పై వందలాది రైతు కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలన్నారు. గతంలో ఇచ్చిన రూ. 70 కోట్ల జీవో ను పాస్ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు సంబంధం లేకుండా రైతుల బాగు కోసం మత్తడి పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదు అనే మాటను నిజం చేయాలంటే రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గతంలో కట్ట తెగినప్పుడు అప్పటి ప్రజాప్రతినిధులు స్పందించి తొందరగా దీన్ని పూర్తి చేశారని.. అదే స్ఫూర్తితో ఇప్పుడు కూడా మత్తడిని పునరుద్ధరించాలని కోరారు. మొంథా తుపాను కారణంగా తెలంగాణ మొత్తం రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్, ఖమ్మం రైతులకు మాత్రమే ఎకరాకు రూ. 10 వేలు ఇస్తామన్నట్లుగా విన్నామని చెప్పారు. శంకరపట్నంలో కూడా వరి రైతులు నష్టపోయారని.. వారికి కూడా పరిహారం ఇవ్వాలన్నారు. ఎకరాకు రూ. 10 వేలు కాకుండా ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు చేతికొచ్చిన పంటను రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పుడు పంట కోసిన కూడా 25 శాతం వచ్చే పరిస్థితి లేదన్నారు. అందుకే ప్రభుత్వం రైతుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపి అధికారులను ఫీల్డ్ కు పంపించి పంట నష్టం లెక్కలు తీయాలన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా కేంద్రం తరఫున రైతులకు పంట నష్టం పరిహారం ఇప్పించాలని కోరారు.

# భూదాన్ భూముల వ్యవహారం

## – ఐఏఎస్, ఐపీఎస్‌లకు హైకోర్టులో ఊరట

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్31 : భూదాన్ భూముల వ్యవహారంలో ఐఏఎస్, ఐపీఎస్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. అక్టోబర్ 17వ తేదీన సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ శుక్రవారం సస్పెండ్ చేసింది. నాగారం సర్వే నంబర్ 194, 195ల్లోని బ్యూరోక్రాట్స్ భూములను నిషేధిత జాబితాలో ఉంచాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో బ్యూరోక్రాట్స్ అపీల్ చేశారు. ఈ నేపథ్యంలో ఆధారాలను పరిశీలించిన తర్వాత డివిజన్ బెంచ్ తీర్పు వెల్లడించింది. అవి భూదాన్ భూములు కానప్పుడు నిషేధిత జాబితాలో ఎందుకు ఉండాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఐఏఎస్, ఐపీఎస్‌లకు సర్వే నంబర్ 194,195 భూమి పట్టా భూములేనని జిల్లా కలెక్టర్ రిపోర్ట్ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని సర్వే నంబర్లు 181,182, 194, 195లలో గల భూదాన్ భూములను ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతరులు అక్రమంగా పొందారంటూ ఆరోపణలు ఉన్నాయి.

# తెలంగాణలో సోలార్ విద్యుత్‌కు నైవేలీ పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి

సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం

కుసుమ్ పథకం ద్వారా రైతులు తమ పొలాల్లోనే సోలార్ పంప్ సెట్లతో విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే, గృహ అవసరాల కోసం లక్షలాది కుటుంబాలు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రిడ్ కు అనుసంధానం చేసుకుని, విక్రయించుకునే వీలు కలుగుతుందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో కనీస మద్దతు ధరను భారీగా పెంచామని, యూరియా వంటి ఎరువుల ధరలు పెరిగినా కూడా సబ్సిడీ ధరకే రైతులకు అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి 450 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లకు అనుమతి ఇచ్చామని, అలాగే 40 వేల సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు కేటాయిస్తున్నట్టు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారని.. ఇందులో 20,000 యూనిట్లు మొదటి విడతలో ఇన్‌స్టాల్ చేస్తామని వివరించారు. రామగుండం ఎన్టీపీసీలో 4,000 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను దశలవారీగా నిర్మిస్తు న్నామని తెలిపారు. మొదటి విడతలో రూ.12,000 కోట్లతో నిర్మించిన ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో ప్రారంభించారని, రెండో విడతలో 3800 మెగావాట్ల ప్రాజెక్టు పనులు కొనసాగు తున్నాయని చెప్పారు. ఇందులో ఉత్పత్తి చేసే విద్యుత్‌లో 80 శాతం తెలంగాణకే కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. అయితే తెలంగాణ ప్రభుత్వం మొత్తం విద్యుత్ కొనుగోలు చేయకుండా మూడో వంతు మాత్రమే తీసుకుంటోందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీపీసీ ఉత్పత్తి చేసిన మొత్తం విద్యుత్‌ను కొనుగోలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు పూర్తయ్యాయని, మరో 56 మెగావాట్ల సోలార్ ఎ÷-లాంట్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రామగుండంలో 121 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రెండేళ్లుగా మైనారిటీలకు అన్యాయం చేసి, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల దృష్ట్యా ఓట్ల కోసం ఆ వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తున్నారని అన్నారు. అజారుద్దీన్‌పై, మైనారిటీలపై ప్రేమ ఉంటే రెండు సంవత్సరాల క్రితం ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికార దుర్వినియోగంతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.

# తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

ఇప్పటివరకు కేవలం సెకండ్ ఇయర్ విద్యార్థులకు మాత్రమే ప్రాక్టికల్ పరీక్షలు జరిగేవి. ఈసారి వీరితో పాటు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకూ ల్యాబ్ ప్రాక్టికల్స్ నిర్వహించాలని బోర్డు నిర్ణయించింది. ఈ నిర్ణయంతో జనవరి 21వ తేదీన ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్ష, జనవరి 23వ తేదీన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, జనవరి 24వ తేదీన ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహించనున్నారు.

# రెండేళ్లలోనే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

నోటికొచ్చిన హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తాం.. యువతులకు స్కూటీలు ఇస్తాం.. వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తామంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఇలాంటి సమయంలోనే ప్రజలు తెలివిగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఎలా దారి తప్పించిందో గుర్తుచేసుకోవాలని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డబ్బులు ఇచ్చి ప్రలోభ పెట్టేందుకు కూడా కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని.. ఆ డబ్బులు తీసుకొని మిగితా బాకీ డబ్బులు ఎప్పుడిస్తారో నిలదీయా లన్నారు. ఇవి కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలని అభివర్ణించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టిన ఈ బుల్డోజర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. కొందరు కాంగ్రెస్ నేతలు ప్రజలపై బెదిరింపులకు దిగుతున్నారని.. వారికి ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని ధైర్యం చెప్పారు. ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ హఠాన్మరణంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక వచ్చిన విషయం తెలిసిందే.

# సమాచారశాఖ డిడి ప్రసాదరావు పదవీవిరమణ

మొదటిపేజీ తరువాయి

అధికారులు కొనియాడారు. ఈ పదవి విరమణ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు డీ.ఎస్ జగన్, డి శ్రీనివాస్, కే వెంకటరమణ, డిప్యూటీ డైరెక్టర్లు హాష్మి, వై వెంకటేశ్వర్లు, సురేష్, ఆర్.ఐ.ఈ జయరాం మూర్తి, తెలంగాణ మాసపత్రిక ఎడిటర్ శాస్త్రి లతోపాటు సమాచార శాఖ అధికారులు, సిబ్బంది, డిడి ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సలహాదారులుగా సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావులు

మొదటిపేజీ తరువాయి

నిరాశ చెందిన సుదర్శన్ రెడ్డికి ఇప్పుడు కీలకమైన బాధ్యత లభించడం, పార్టీ అంతర్గత రాజకీయాల్లో సమతుల్యత సాధించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రి పదవి ఆశించిన మరో సీనియర్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మొత్తానికి, బుజ్జగింపు చర్యలు సఫలీ కృతమైనట్లు కాంగ్రెస్ భావిస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అభి వృద్ధి కార్యక్రమాల అమలు సలహాదారుడిగా నియమిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సుదర్శన్ రెడ్డి కేబినెట్ సమావేశాలకు కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన క్వార్టర్ కేటాయించాలని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి. అదే విధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కొరాల ప్రేమ్ సాగర్ రావుకు పౌరసర ఫరాల కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని ప్రభుత్వం అప్పగించింది. ఆయనకు కూడా కేబినెట్ హోదా కల్పిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

# చరిత్ర సృష్టిద్దాం రండి

మొదటిపేజీ తరువాయి

సమూలంగా పెకిలిస్తాం. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు. దానిని నెహ్రూ గౌరవించలేదు. పటేల్, అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది. ఆయన దూరదృష్టిని మరిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. దానివల్ల కశ్మీర్, దేశంలో అశాంతి నెలకొంది. ఉగ్రవాదాన్ని దాయాది దేశం పెంచి పోషించింది. ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో ఆ ఉగ్రవాదులకు తెలిసింది. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహించాం. ఆయన ఆకాంక్షలను మేం గౌరవించాం. అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉంటుంది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దాం అని మోదీ పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల చేశామని వెల్లడించారు. పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్‌ను పురస్కరించుకొని ప్రత్యేక పరేడ్ ఏర్పాటుచేశారు. ఇందులో సైనిక దళాల కవాతు ఆకట్టుకుంది.

# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి




మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశ ముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు.కాగా.. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక పక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్‌పార్టీలో చేరారు.

# నెరవేరుతున్న పేదోడి సొంతింటి కల

## - ఇందిరమ్మ రాజ్యం లో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు



మంథని. అక్టోబర్ 31(ఆకాంక్ష) : కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదోడి సొంతింటి కల నెరవేరడంతో పేద మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వ పని తీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మంథని మండలం మల్లెపల్లి గ్రామంలో ఆతుకూరి రజిత –సంతోష్ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కావడంతో శుక్రవారం ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసి పనులు మొదలు పెట్టారు. ఈ సందర్భంగా వారు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గోదావరి మహా హారతి కరపత్రాల ఆవిష్కరణ



మంథని. అక్టోబర్ 31(ఆకాంక్ష) : గోదావరి హారతి ఉత్సవ సమితి మంథని ఆధ్వర్యంలో ఈనెల 3న నిర్వహించనున్న గోదావరి మహా హారతి కరపత్రాలు శుక్రవారం ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ, ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. మంథని పరిసర ప్రాంతాల ప్రజలు భక్తులు, హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి మాత ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్ గుప్తా, రావుల సతీష్, బత్తుల సత్యనారాయణ, మేడగొని రాజమౌళి గౌడ్, బోట్ల ఆంజనేయులు, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, నామని నగేష్, బోయిని నారాయణ, నాంపల్లి రమేష్, మురళి, నారమల్ల కృష్ణ, వంగల తిరుమలేష్, ఇసంపెల్లి కొమురయ్య, గుడ్ల గురువేష్, కొమరవెల్లి హరీష్, కుమ్మరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం వేడుకలు

మెదక్,అక్టోబర్ 31(ఆకాంక్ష) : దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కుమనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పాపన్నపేట మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పోలీస్ బృందం ఆధ్వర్యంలో ఈ ఉదయం "ప్రేమతో ఓకే రన్" కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో యువత, విద్యార్థులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ ఐక్యత నినాదాలతో, దేశభక్తి జెండాలతో రన్ ప్రారంభమైంది. పాల్గొన్నవారందరూ "జై సర్దార్ వల్లభాయ్ పటేల్", "జై పాపన్నపేట", "జై పోలీస్ బృందం" అంటూ నినాదాలు చేస్తూ దేశ సమైక్యతకు తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు అప్రతిహతంగా పోరాడిన మహానేత. ఆయన ఆలోచనలు, ఆత్మస్ఫూర్తి మనందరికీ ప్రేరణ కావాలి. ఈ రన్ ద్వారా యువతలో దేశభక్తి, ఐక్యత భావన పెంపొందించడమే మా లక్ష్యం" అని అన్నారు. రన్ అనంతరం పాల్గొన్న వారికి పోలీసు అధికారులు సర్టిఫికెట్లు, అభినందనలు అందజేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు సమన్వయంగా సహకరించారు.

# ఓదెలలో సర్దార్ వల్లభాయ్ పటేల్

## - 150వ జయంతి సందర్భంగా 2కె రన్...

## - 2కె రన్ తో ఆరోగ్యం ఉల్లాసం యువతలో ఉత్సాహం!





ఓదెల. అక్టోబర్31 (ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లా ఓదెల గ్రామంలో శుక్రవారం ఉదయం 6 గంటలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా 2కె రన్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై దికొండ రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, భారత ఐక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన 1875 అక్టోబర్ 31న గుజరాత్‌లోని నదియాద్ గ్రామంలో జన్మించి, బారిష్టర్‌గా ఇంగ్లాండ్‌లో విద్యనభ్యసించి, తిరిగి స్వదేశానికి వచ్చి భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. భారతదేశపు మొదటి ఉపప్రధానిగా, హోం మంత్రిగా పనిచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్, స్వతంత్ర భారత్‌లో 530కు పైగా రాచరిక సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో అసాధారణ నాయకత్వాన్ని ప్రదర్శించారని సీఐ అన్నారు. అందుకే ఆయనను భారత ఉక్కుమనిషి అని గౌరవంగా పిలుస్తున్నారని గుర్తుచేశారు. అలాగే యువత ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ వ్యాయామం, రన్నింగ్ వంటి కార్యక్రమాలు తప్పనిసరిగా అలవర్చుకోవాలని సూచించారు. 2కె రన్‌లో పాల్గొన్న యువత ఉత్సాహం అభినందనీయమని పేర్కొన్నారు. యువత మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవ్వాలంటే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా గంజాయి మరియు సైబర్ నేరాల నుంచి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. గంజాయి వాడకం వల్ల ఎన్నో కుటుంబాలు చీకటిమయం అవుతున్నాయని, మంచి భవిష్యత్తు ఉన్న యువకులు తప్పుదారులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, వాటికి ఎంత దూరంగా ఉంటే అంత సుఖమయమైన జీవితం సాగుతుందని సూచించారు. ఈ సందర్భంగా శాంతి పావురాన్ని ఎగరవేసి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి 2కె రన్‌కు శ్రీకారం చుట్టారు. ఓదెల గ్రామ వీధులలో యువత ఉత్సాహంగా పరుగులు తీశారు. రన్నింగ్‌లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి, రెండో, మూడో బహుమతులు ప్రదానం చేశారు. విజేతలకు సీల్డు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, డాక్టర్ అల్లం సతీష్, డాక్టర్ ఎం.భీష్మ చారి, గ్రామ పెద్దలు, స్థానిక యువకులు పాల్గొన్నారు. మొత్తం 200 మందికి పైగా యువకులు ఈ రన్నింగ్ పోటీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక ప్రజలు, పోలీస్ అధికారులు, వైద్యులు, యువత కలిసి ఓదెల గ్రామంలో సమైక్యత, ఆరోగ్యం, ఉల్లాసం నినాదాలతో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని గుర్తుండిపోయే విధంగా జరుపుకున్నారు.

# పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్15 సమస్యపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

## - మహేశ్వరం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ చొరువతో దిగివచ్చిన ప్రభుత్వం





రంగారెడ్డి జిల్లా/ మహేశ్వరం, అక్టోబర్ 31 (ఆకాంక్ష న్యూస్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్దపులి నాగారం మీదుగా శంషాబాద్ వెళ్లే రహదారి పెద్ద గోల్కొండ వద్ద ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ 15 నీరు నిలిచిపోవడంతో.. చిన్న గోల్కొండ చెరువు నరసింహ కుంట అడుగు ఎత్తు తగ్గించాలని మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది వెంటనే స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. శుక్రవారం పెద్ద గోల్కొండ వద్ద ఉన్న సమస్య పట్ల చుట్టూ ఉన్న గ్రామ ప్రజలందరితో.. మాట్లాడి ప్రతి ఒక్కరి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం చిన్న గోల్కొండ . నరసింహ కుంట చెరువును సందర్శించి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకోవడం స్థానికంగా ఉన్న నాయకులతో మాట్లాడటం జరిగింది. మహేశ్వరం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ మాట్లాడుతూ.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి సమస్యపై వెంటనే స్పందించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. చిన్న గోల్కొండ బాదురు గూడా, పెద్ద గోల్కొండ, పెద్దపులి నాగారం, పడమటి తండా, నందు పల్లి, గ్రామస్తులు.. ఈ యొక్క సమస్యపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి తెలియజేయడం జరిగింది వీలైనంత తొందరలో.. సమస్య పరిష్కారం చేస్తానని రంగనాథ్ తెలియజేయడం జరిగింది మాజీ ఎంపీపీ కొం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ ప్రత్యేకగా చుట్టుపక్కల ప్రజల సమస్య తీరాలంటూ.. చాలా రోజుల నుండి.. ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.





# దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించుటకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

## - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, అక్టోబర్ -31(ఆకాంక్ష) : దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించుటకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు డి.వేణు, జె అరుణశ్రీ లతో సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని భారత ప్రథమ హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన అక్టోబర్ 31న ప్రతి ఏటా నిర్వహించు కుంటున్నామని తెలిపారు. దేశ ప్రజలలో మనమంతా భారతీయుల మనే భావనను సుస్థిరం చేసిన మహనీయుడు అని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని భావి తరాలు ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన దిశగా కృషి చేసి దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితమవుతామని, దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచటానికి స్వీయ తోడ్పాటు నందిస్తానని ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అంతకు ముందు జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఐటి ప్రాంగణం నుంచి చౌరస్తా వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2 కిలో మీటర్ల యూనిటీ ఫర్ రన్ ర్యాలీ ను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య , వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

## - నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

గోదావరిఖని,అక్టోబర్ 31,(ఆకాంక్ష): రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్,ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 41వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక ఎమ్మెల్య క్యాంప్ కార్యాలయం సమీపంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం సందర్బంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం మీడియాను ఉద్దేశించి నాయకులు గట్ల రమేష్,యాకుబ్, మాట్లాడుతూ...దేశ మాజీ ప్రధానిగా స్వర్గీయ ఇందిరా గాంధీ ఎన్నో గొప్ప పనులకు శ్రీకారం చుట్టారని,దేశంలో నిరుపేదలు లేకుండా చేయాలనే ఉద్దేశంతో గరీబీ హటావో అనే నినాదంతో క్షేత్రస్థాయిలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారిని ఉన్నత స్థితికి తీసుకురావడానికి అనేక ప్రయత్నాలు చేశారని, దేశంలోని బ్యాంకులను జాతీయకరణ చేసేటువంటి కార్యక్రమాలు చేశారని,దేశంలో ఎమర్జెన్సీ జరిగిన సమయంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో సఫలీకృతమై ఐరన్ లేడీ ఆఫ్ ఇండియా గా కీర్తింపబడిన మొట్టమొదటి మహిళా ప్రధానిగా చరిత్ర పుటల్లో నిలిచారని, వారి ఆశయాలను కొనసాగించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ నివాళులర్పించే కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి,దీటి బాలరాజు, ఎండీ. ముస్తఫా,తిప్పారపు శ్రీనివాస్, బొమ్మక రాజేష్, చుక్కల శ్రీనివాస్, దొంత శ్రీనివాస్,కొమ్ము వేణు, కళ్యాణి సింహాచలం, ధూళికట్ట సతీష్,సన్నీ భాయ్,శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణ్,గుర్రం గోపి,అల్లి శంకర్,చెరుకు శంకర్, హఫీజ్,కుమార్,అడప కృష్ణ,వెంకటేష్, రాంకీ, తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులున్నారు.



## కన్నాయిగూడెం మండలంలోని ఏటూరు మరియు కన్నాయిగూడెం సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులకు విజ్ఞప్తి

ములుగు జిల్లా/ ఏటూరునాగారం, అక్టోబర్ 31 (ఆకాంక్ష న్యూస్): ఏటూరునాగారం నుండి ఏటూరు వరకు కొత్త 11%ఖ౦% లైన్ పనుల కోసం రేపు అనగా శనివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 01:30 వరకు మరియు మధ్యాహ్నం 02:30 నుండి సాయంత్రం 04:30 గంటల వరకు పైన తెలిపిన సమయలలో రెండు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదు.కావున కన్నాయిగూడెం మండలంలోని విద్యుత్ వినియోగదారులు ముఖ్యంగా రైతు సోదరులు పైన తెలిపిన సమయములలో సహకరించగలరని విద్యుత్ శాఖ ఇంజనీర్ కన్నాయిగూడెం గారు ఒక ప్రకటన ద్వారా తెలియపరిచినారు.

## కలెక్టరేట్లో ధాన్యం కొనుగోళ్లకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు



జనగామ టౌన్, అక్టోబర్ 31(ఆకాంక్ష న్యూస్): ధాన్యం కొనుగోళ్లలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి జనగామ కలెక్టరేట్లో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది కలెక్టర్ రిజ్వాన్ భాషా ఈ కంట్రోల్ రూమ్ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే 8520991823 నెంబర్కు సంప్రదించాలని ఆయన రైతులకు సూచించారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్

వరంగల్ /వర్ధన్నపేట/అక్టోబర్ 31(ఆకాంక్ష న్యూస్): వర్ధన్నపేట పట్టణా కేంద్రనికి చెందిన బండి పద్మ-కుమారస్వామి పెద్ద కుమార్తె సౌమ్య -వరుణ్ గౌడ్ ల మరియు వంగాల పూర్ణ -యాదగిరి కుమార్తె అభినయ - సాయికృష్ణ వివాహ వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు & తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీ కొండేటి శ్రీధర్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్రావు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కొండేటి అనిత సత్యం, యాదగిరి గౌడ్ ,భాస్కర్, ఆఫ్సార్, ఎల్లగౌడ్, శ్రీనివాస్, సంపత్, శ్రీనివాస్,ఏలీయా, మధు,రమేష్ ,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో సిపిఎం నేత దారుణ హత్య?




ఖమ్మం జిల్లా/ చింతకాని మండలం, అక్టోబర్ 31 (ఆకాంక్ష న్యూస్): ఖమ్మం జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మధిర శాసనసభ నియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం సిపిఎం సీనియర్ నేత సామినేని రామారావు ను అత్యంత పాశవికంగా గుర్తు తెలియని దుండగు లు హత్య చేశారు.. వివరాల్లోకి వెళ్తే.. సామినేని రామారావు రోజూ మాదిరి గానే శుక్రవారం మార్నింగ్ వాక్ కు వెళ్లారు. ఆ సమ యంలో మార్గమధ్యంలో ఆయన్ను అడ్డగించిన దుండగులు, పదునైన ఆయుధంతో గొంతుకోసి హతమార్చారు. రక్తపు మడుగులో పడివు న్న ఆయన్ను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరు కున్నారు. పరిసరాలను పరిశీలించి, సాక్ష్యాధారా లను సేకరించే పనిలో పడ్డారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఈ హత్య వెనుక రాజకీయ లేదా వ్యక్తిగత కక్షలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో పాతర్లపాడు గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


## పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాం



ములుగు జిల్లా/ మంగపేట, అక్టోబర్ 31 (ఆకాంక్ష న్యూస్) : భారత స్వతంత్ర దేశంగా ఏర్పడిన తరువాత కూడా సుమారు 565 రాజ్యాలు హైదరాబాద్ సంస్థనంతో కలిపి భారత్ లో విలీనం కాలేదు. దేశానికి మొదటి ఉప ప్రధాని, హోం శాఖ మంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు వున్నారు. వీరు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, ఆటక్ నుండి కటక్ వరకు వున్న చిన్న చిన్న రాజ్యలను భారతదేశం దేశంలో కలపడానికి విశేషమైన కృషి చేసారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ధిర్యం, రాజకీయ చాణక్యం, స్థిరమైన సంకల్పం వల్లనే భారత యూనియన్ లో చిన్న చిన్న రాజ్యలన్నీ కలపగాలిగారు. భారత్ ను ఒక సర్వబౌమ దేశంగా ఏకికరించే మహోత్తర కార్యానికి పునుకునుని సఫలికృతమయ్యారు దేశాన్ని ఒకటిగా చేసారు. అందుకే పటేల్ గారి 150 వ జయంతిని దేశం మొత్తం సంబరాలు జరుపుకొంటుంది. ఈ రోజు మంగపేట లో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150 వ జయంతి ని పురస్కరించుకొని మంగపేట పోలీస్ లు మంగపేట కేంద్రంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాం లో సుమారు 200 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, యువజన సంఘాలు, పాల్గొన్నారు.

## అందరూ పరిశీలించే వారే...పరిష్కారం చూపేవారు లేరు





జనగామ జిల్లా/పాలకుర్తి అక్టోబర్ 31 (ఆకాంక్ష న్యూస్): భారీ వర్షం కారణంగా ముంపుకు గురైన పోతన కళాశాల వీధులలో మురుగునీరు చెత్తాచెదారము ఇప్పటికి అలాగే ఉన్నది. వర్షం కురిసి మూడు రోజులైనా అధికారులు ,నాయకులు వచ్చి చూసి వెళుతున్నారు తప్ప పరిష్కార మాత్రం చూపడం లేదు, నామమాత్రంగా చేసి చేతులు దులుపుకొని వెళ్తున్నారు. ప్రజలంటే పాలకులకు పట్టింపు లేదా స్థానిక నాయకులకు సోయి లేదా అని కాలనీవాసులు తమగోడు వెళ్లగక్కుతున్నారు. ఎలక్షన్లు వచ్చినప్పుడు ఏ ఆపద వచ్చిన మేము ముందు ఉంటామని చెప్పిన నాయకులు ఒక్కరు కూడా ముందుకు రావడం లేదు. ఇదే మాదిరిగా తమ గృహాల ముందు ,షాపుల ముందు ,వారి వీధులలో జరిగి ఉంటే అధికారులను బెదిరించి మరి పని చేసుకుంటారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధులలో మురుగునీరు, చెత్త చెదారం చేరడం వలన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని భయభ్రాంతులకు లోనవుతున్నారు. సామాజిక మధ్యమాలలో పత్రికా వార్తలలో చూసి స్థానిక నాయకులు వచ్చి తామే అంతా చేసినట్లుగా ఫోటోలకు ఫోజులు ఇచ్చి పోవడమే తప్ప చేసిన పని మొత్తం శూన్యం. కాలనీవాసులు సంబంధిత ఇంచార్జి అధికారికి ఫోను చేయగా మేము చేయవలసిన వరకు చేసాము, ఇంతకంటే ఏమి చేయలేమని బాధ్యత రహితంగా సమాధానం చెప్పరాని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అధికారులు ప్రజల కొరకు పని చేస్తున్నారా, అధికారుల మెప్పు కోసం పని చేస్తున్నారా అర్థం కావడం లేదనీ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు

## రైతులకు అండగా ఉండండి - జిల్లా కలెక్టర్



జనగామ టౌన్, అక్టోబర్ 31(ఆకాంక్ష న్యూస్): జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష వర్షాల నేపథ్యంలో రైతులకు అండగా ఉండాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు ధాన్యం కొనుగోలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో వర్షానికి తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలించాలని ఆయన సూచించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్డీవోలు ఎమ్మార్వోలు పాల్గొన్నారు



## కార్తీక మాస ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా /పాలకుర్తి అక్టోబర్ 31 (ఆకాంక్ష న్యూస్):ప్రముఖ పుణ్య క్షేత్రం అయినటువంటి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ నెల 05 న బుధవారం నిర్వహించు కార్తీక పౌర్ణమి, గిరిప్రదక్షిణ, లక్ష దీపోత్సవం అఖండ జ్యోతి దర్శనం కార్తీక మాస ఉత్సవాల వాల్ పోస్టర్ ను ఎమ్మెల్యే యశస్వి రెడ్డి శుక్రవారం సాయంత్రం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు , సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భర్త హత్యకు భార్య ప్లాన్.. చివరికి?



బంగళూర్, అక్టోబర్ 31 (ఆకాంక్ష న్యూస్): బెంగళూరులో భర్త రాజేంద్రను హత్య చేయించేందుకు భార్య సంగీత చేసిన ప్లాన్ విఫలమైంది. ఈ కుట్రలో ఆమె సోదరుడు, అతని స్నేహితులు, ఒక బాలుడు కూడా పాల్గొన్నారు. అక్టోబరు 25న సాయంత్రం, సంగీత భర్తను ముడా లేఅవుట్ వద్దకు తీసుకెళ్లగా, అక్కడ కారులో ఉన్న సంజయ్, మిగిలిన ఇద్దరు రాజేంద్రపై దాడి చేశారు. విఘ్నేశ్ కత్తితో రాజేంద్ర కడుపులో పొడిచారు. అటుగా వాహనాలు రావడంతో నిందితులు పరారయ్యారు. భర్త ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి, సంగీత, ఆమె సోదరుడు, ఇద్దరు స్నేహితులను అరెస్ట్ చేశారు..,



## బిజెపి ఆధ్వర్యంలో ఏక్తా ర్యాలీ

జనగామ టౌన్, అక్టోబర్ 31(ఆకాంక్ష న్యూస్): సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదినంశత జయంతి ఉత్సవాల్లో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఆధ్వర్యంలో ఏక్తా ర్యాలీ నిర్వహించారు జనగామ ఆర్టీసీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం నుంచి నెహ్రూ పార్క్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొమ్మకండి అనిల్ గౌడ్ తోకల హరీష్ బొమ్మన బోయిన శివరాజ్ యాదవ్ కొంతంశ్రీనివాస్ దుబ్బ రాజశేఖర్ తోకల ఉమారాణి తదితరులు పాల్గొన్నారు



## ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నేతల నివాళి

జనగామ టౌన్, అక్టోబర్ 31(ఆకాంక్ష న్యూస్): ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా జనగామ కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా నాయకులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారు మాట్లాడుతూ దేశంలో ఎన్నో సంస్కరణలు చేపట్టిన ఘన చరిత్ర ఇందిరాగాంధీకే దక్కుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ జీవితం అందరికీ ఆదర్శప్రాయం

**- దేశ ఐక్యత కోసం ప్రాణాలర్పించిన ధీరవనిత**

**- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ వెల్లడి**

**- వరంగల్ కాశిబుగ్గలో ఉక్కుమహిళ విగ్రహానికి పూలమాల వేసి నివాళి**






వరంగల్, అక్టోబర్ 31 (ఆకాంక్ష న్యూస్): ఇందిరమ్మ జీవితం యావత్ భారతీయులందరికీ ఆదర్శప్రాయమని దేశ ఐక్యత కోసం ప్రాణాలర్పించిన ధీరవనిత అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. శుక్రవారం భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వరంగల్ కాశిబుగ్గ సెంటర్ లోని ఇందిరా గాంధీ విగ్రహానికి రాష్ట్ర శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మంత్రి సురేఖ మీడియా మాట్లాడుతూ గరిబీ హఠావో అనే నినాదంతో దేశంలోని ప్రతి పేద వాడి కడుపు నింపి ఆకలి తీర్చిన గొప్ప నాయకురాలు స్వర్గీయ ఇందిరా గాంధీ అని చెప్పారు. భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన ఉక్కు మహిళ ఇందిరమ్మ అని స్పష్టం చేశారు. ఆ మహనీయురాలు రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని శక్తిమంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే స్థాయికి ఆమె ఎదిగిన తీరు మనకి ఎంతగానో స్ఫూర్తిదాయకమన్నారు. ఇందిరమ్మ ఈ దేశానికి అందించిన సేవలు నాటితరం నాయకులకే కాదు నేటితరం నాయకులకు సైతం ఆచరణీయమన్నారు. తాను తన రాజకీయ జీవితంలో ప్రతి సందర్భంలోనూ ఇందిరమ్మను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్ళినట్టు వివరించారు. 1964లో ఆమె తండ్రి, భారత తొలి ప్రధానమంత్రి జవహర్?లాల్? నెహ్రూ మరణం అనంతరం ఇందిరా గాంధీ రాజ్యసభకు ఎన్నికై... లాల్ బహదూర్? శాస్త్రి మంత్రిమండలిలో ప్రసారశాఖ మంత్రిగా ఆమె విశిష్ట సేవలు అందించారన్నారు. అనంతరం దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో 1966లో మొదటిసారి ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించి... దేశ మొదటి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ చరిత్ర సృష్టించారన్నారు. కాగా, ఇందిరాగాంధీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టి... మన భారత దేశ స్థితిని గతిని మార్చివేశారని కొనియాడారు. బ్యాంకుల జాతీయకరణ, జమీందారీ వ్యవస్థ రద్దు, రాజ భరణాల తొలగింపు వంటి గొప్ప విప్లవాత్మక పథకాలతో భారతదేశ అత్యున్నత ప్రధానమంత్రిగా నిరూపించుకున్నారన్నారు. ఈ దేశ ప్రజలు బాగుపడాలని పడాలని ఎన్నో మంచి పనులు చేయడంతో ఆమెను ఆనాడు దేశ ప్రజలంతా ఇందిరానే ఇందిరా ఇందిరానే ఇండియా అంటూ కీర్తించారని తెలిపారు. అయితే, దేశంలో అంతర్గత తీవ్రవాదాన్ని రూపుమాపే చర్యల్లో భాగంగా 'ఆపరేషన్ బ్లూ స్టార్'లో అమృత్ సర్‌లోని గోల్డెన్ టెంపుల్ వద్ద చేపట్టిన సైనిక చర్య తర్వాత 1984 అక్టోబర్ 31న తన ఇద్దరు అంగరక్షకుల చేతిలో దారుణంగా హత్యకు గురయ్యారని వాపోయారు. అయితే, ఆమె దేశభక్తి, ధైర్య సాహసాలు, దేశాభివృద్ధికి ఆమె చూపిన మార్గం ఇప్పటికీ దేశ ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలకు స్ఫూర్తినిచ్చే నాయకురాలిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు మన ఇందిరమ్మ అని చెప్పారు. భారతదేశ సమగ్ర అభివృద్ధికి తీసుకున్న కీలకమైన నిర్ణయాలు, సేవలను ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మననం చేసుకుని ఉక్కు మహిళకు ఘనంగా నివాళి అర్పించాల్సిన అవసరం ఉ ందన్నారు. అయితే, ఇందిరా గాంధీకి మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేశారు. 1980 ఎన్నికల్లో మన తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి ఆమె ఎన్నికై ఈ దేశానికి ప్రధానిగా సేవలందించారన్నారు. ఈ నేపథ్యంలోనే మన రాష్ట్రంలో ఉన్న ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఆమె హయాంలోనే మనకు వచ్చాయని, ఆ విధంగా ఇందిరమ్మ మన రాష్ట్ర అభివృద్ధికి ఆనాడే పాటుపడ్డారన్నారు. ఇక ఈ దేశం ఐక్యంగా ఉండేందుకు ఆ మహనీయురాలు చేసిన కృషికి ఇందిరమ్మ పేరు మీద మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు అనే బృహత్తరమైన కార్యక్రమం మన ప్రజా ప్రభుత్వం సమర్థవంతంగా చేపడుతుందని అన్నారు. అయితే, ఈ ఒక్క రోజే కాకుండా%ౌ% రానున్న రోజుల్లోనూ ఇందిరమ్మ సేవలను పార్టీలకతీతంగా మనమంతా మననం చేసుకోవాల్సిన అనివార్యత ఎంతైనా ఉందని మంత్రి సురేఖ గుర్తు చేశారు.

# వరంగల్ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న ప్రాముఖులు







వరంగల్/ భద్రకాళీ దేవస్థానం, అక్టోబర్ 31(ఆకాంక్ష న్యూస్): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఈ రోజు ఉదయం పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రముఖ తెలుగు సినీ దర్శకులు శ్రీ వంగ సందీప్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు శ్రీ తొనువునూరి వీరన్న, శ్రీమతి మయూరిరామేశ్వర్రావులు తదితరులున్నారు. పూజానంతరం శ్రీ సందీప్ రెడ్డికి శ్రీ భద్రకాళి శేషు మహదాశీర్వచనం నిర్వహించి ధర్మకర్తలు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. సాయంకాలం కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా భక్తులు దీపారాధన నిర్వహించారు. మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. దేవస్థానానికి విచ్చేసిన ముత్తైదువులకు వాయినాలు అందజేశారు. రామల సునీత కార్యనిర్వహణాధికారి/సహాయ కమీషనర్, శ్రీ భద్రకాళీ దేవస్థానం, వరంగల్.

## బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారి ఆదేశాల మేరకు మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు







ములుగు జిల్లా/ఏటూరు నాగారం , అక్టోబర్ 31 (ఆకాంక్ష న్యూస్): గత ఐదు రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండారపు రాజు గారి తండ్రి గుండారపు ముత్తయ్య గారు అనారోగ్య కారణంతో చనిపోవడం జరిగింది అది తెలుసుకున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు ఆదేశాల మేరకు కాకులమర్రి ప్రదీప్ రావు గారు వారి ఇంటికి వెల్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతు ని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో తాడూరి రఘు, కాకులమర్రి భాస్కర్ బాబు, కుమ్మరి చంద్రబాబు, జాడి. బోజారావు, వావిలాల ముత్తయ్య, దేపాక శ్రీరామ్, పర్వతాల ఎల్లయ్య, ఎండి ఖలీల్, బట్టు రమేష్, వావిలాల కిషోర్, ఎర్రల సారయ్య, గుండారపు శీను, భాస శరత్, తాండ్ర విజయ్, తదితరులు పాల్గొనడం జరిగిందిలి

## వర్షాలు , వరదల కారణంగా ఇబ్బంది పడుతున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేసిన పోలీసులు







హన్మకొండ టౌన్ , అక్టోబర్ 31 (ఆకాంక్ష న్యూస్): ఓల్డ్‌ఏజ్ హోమ్ కేసర్ గార్డెన్ స్వయంకృషి వృద్ధాశ్రమం లోని కొంతమందికి భారీ వర్షాల కారణంగా వసతులు లేక ఇబ్బంది పడుతున్న వృద్ధులకు ,వారి పరిస్థితిలను తెలుసుకొని వారికి భోజనము పెట్టించి మరియు వారితో కలిసి భోజనం చేసిన హనుమకొండ పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ సతీష్ మరియు కానిస్టేబుళ్లు హరి ప్రసాద్ ,కుమారస్వామి తదితరులు.

## సూచిక బోర్డులకు అడ్డుగా ఉన్న చెట్లు తొలగింపు

**- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు తన సొంత ఖర్చులతో జెసిబి తో చదును చేపించిన ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపెల్లి యాదగిరి**

**- అభినందించిన ఎస్ఐలు సాయిబాబు,రాజు**





వరంగల్/ వర్ధన్నపేట, అక్టోబర్ 31(ఆకాంక్ష న్యూస్): వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద గుంపులు గా పెరిగిన చెట్లు ప్రయాణానికి అడ్డుగా ఉ న్నాయి. ఫలితంగా తరుచు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతు న్నాయి. రహదారి వెంట రోడ్డుకు ఏపుగా పెరిగిన చెట్లతో ఉప్పరపల్లి గ్రామం నుండి వచ్చే వాహనాలు జాతీయ రహదారి నుండి వెళు న్న వాహనదారులకు కనబడక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద ఇటీవల కారు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. అదేవిధంగా చాలా మంది వాహనదారులు ప్రమాదాలకు గురవుతూ గాయాల పాలవుతున్నారు. దింతో ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద ఉన్న సూచిక బోర్డులకు అడ్డుగా ఉన్న చెట్లతో పాటు రహదారి పైకి వచ్చిన చెట్టు కొమ్మలను వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు ఓబిసి జిల్లా కార్యదర్శి నాంపల్లి యాదగిరి ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో వర్ధన్నపేట ఎస్సైలు సాయి బాబు, మేరుగు రాజు తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా సొంత ఖర్చులతో చెట్లు తొలగించేందుకు సహాయం చేసిన ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరిని అభినందించారు. ఉప్పరపల్లి క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు కనిపించకపోవడంతో జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించినట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు. దీంతో రహదారి ఎప్పటిలాగా విశాలంగా మారడంతో పాటు దారి కనబడకుండా అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడంతో వాహనదారులు, పాదాచారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీపాది సతీష్, దాడి రాజు, మహమ్మద్ వలి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం గారికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే దొంతి



హన్మకొండ టౌన్, అక్టోబర్ 31 (ఆకాంక్ష న్యూస్): రెండు రోజుల క్రితం ఉమ్మడి వరంగల్ జిల్లాలో తుఫాన్ కారణంగా నర్సంపేట నియోజకవర్గంతో పాటు పలు నియోజకవర్గాల్లో మరియు హన్మకొండ / వరంగల్ జిల్లా కేంద్రాల్లో తీవ్ర పంట మరియు ఆస్తి నష్టం జరగడంతో నేడు పరిస్థితులను అంచనా వేయడానికి నేడు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు వరంగల్ జిల్లాకి రాగా వారికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు స్వాగతం పలికారు. అనంతరం వరంగల్ జిల్లా కేంద్రంలో సీఎం గారితో పాటు పర్యటించి తదుపరి హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు నర్సంపేట నియోజకవర్గంలో జరిగిన పంట నష్టాన్ని సీఎం గారికి వివరించారు.



# ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనగామ టౌన్, అక్టోబర్ 31(ఆకాంక్ష న్యూస్): జనగామ జిల్లా సిపిఎం కార్యాలయంలో శుక్రవారం ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీజిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ జండాను ఆవిష్కరించారు. 1920లో చికాగోలో కార్మికులు చేసిన పోరాటం ఫలితంగానే ఏఐటీయూసీ ఆవిర్భవించిందని ఆయన అన్నారు పెట్టుబడి వర్గాలకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు



# నూతన సౌకర్యాల హామీ

హైదరాబాద్ /పీర్జాదిగూడ,అక్టోబర్ 31(ఆకాంక్ష న్యూస్): మాజీ మేయర్ శ్రీ అమర్ సింగ్ 4 మరియు 5వ డివిజన్ల పరిధిలోని పర్వతాపూర్ ప్రధాన స్మశానవాటికను సందర్శించారు. అక్కడ ఉన్న వాష్‌రూమ్ సౌకర్యాల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. త్వరలో ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుని కొత్త, ఆధునిక, పరిశుభ్రమైన సౌకర్యాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. శ్రీ అమర్ సింగ్ గారు మాట్లాడుతూ: "ఈ స్మశానవాటిక 4, 5వ డివిజన్ల ప్రజలకు చాలా ముఖ్యం. పరిశీలించిన వాష్‌రూమ్‌ల స్థానంలో అందరికీ మెరుగైన సౌకర్యం మరియు గౌరవప్రదమైన వాతావరణం ఉండేలా చూస్తాం. పరిశుభ్రమైన పీర్జాదిగూడ కోసం మేం కృషి చేస్తున్నాం!" అని చెప్పారు. ఈ పర్యటనలో యాసారం మహేష్ , బోడిగె కృష్ణ, హనుమాన్ దేవాలయం డైరెక్టర్ ప్రశాంత్ , గ్రామ పూర్వీకులు, గ్రామ పెద్దలు మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



# పేదవాడి ఆకలి తీర్చిన ఇందిరా గాంధీ

## - మొగుళ్లపల్లిలోఘనంగాఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

భూపాలపల్లి జిల్లా /మొగుళ్లపల్లి, అక్టోబర్31(ఆకాంక్ష న్యూస్) : మండల కేంద్రంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు బస్టాండ్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూగరీబ్ హటావో నినాదంతో దేశంలోని పేదల ఆకలి తీర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని ఇంద్ర గాంధీకి దక్కుతుందని కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదరిక నిర్మూలలకు కృషిచేసిన నాయకురాలని భారత దేశ మొదటి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆమె దేశానికి అనేక సేవలు చేశారని గుర్తు చేశారు ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వారి ఆశలను కొనసాగించి బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ వర్ధంతి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాలను నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు






వరంగల్/వర్ధన్నపేట, అక్టోబర్ 31(ఆకాంక్ష న్యూస్): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి మరియు మాజీ ఉప ప్రధాని మాజీ హోం మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఆ మహనీయుల చిత్ర పటాలకు మండల అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణతో పాటు బ్లాక్ అధ్యక్షుడు అబిడి. రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు మైస సురేష్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్యల తో కలిసి పూలలు మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఆపరేషన్ బ్లూ స్టార్ కారణంగా తన సిక్కు బాడీ గార్డ్ చేతిలో 1984 అక్టోబర్ 31 న ఇందిరా గాంధీ మరణించడం జరిగింది. బడుగు బలహీన వర్గాలు, దళితులతో పాటు మైనార్టీలంతా తమ అమ్మను కోల్పోయినట్టుగా బాధపడ్డారు . దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన దివంగత ప్రధాని ఇందిర చిరస్మరణీయురాలు. 1966 లో ఇందిరా గాంధీ ప్రధాన మంత్రి అయిన నాటికి దేశములో ఆర్థిక మాంద్యం,పారిశ్రామిక ఉత్పత్తుల పతనం,ఎగుమతులు తగ్గడం,ఆహార ధాన్యాల సంక్షోభం ఏర్పడ్డాయి. వీటితో పాటు బడ్జెట్ డేపిసిట్ పెరగడం,విదేశీ ఆర్థిక సాయంపై ఎక్కువగా ఆధారపడటం వంటివే గాక 1962,1965 నాటి యుద్ధాలు, పాకిస్థాన్,చైనా కూటమి ఏర్పాటులో సైన్యం పై ఖర్చు పెంచడం వంటివి జరిగాయి వర్షాలు లేక కరువు ఏర్పడింది. ధరలు పెరిగాయి,పాలన ఖర్చులు తగ్గించుకోవడం వీలుపడలేదు అయినా యుద్ధ ప్రాతిపదికన ఆహార ధాన్యాలు సేకరించి ప్రజలకు పంచి, వారి ప్రాణాలను కాపాడగలిగారు. 1970 లో అనేక దేశాలు ఆయిల్ సంక్షోభంలో కొట్టుమిట్టాడిన భారత్ ను మాత్రం ఆ సమస్య నుంచి ఇందిర కాపాడగలిగారు. అదేవిధంగా దేశములోని పేదరికాన్ని ప్రారదోలాడానికి గరిభి హేట్టావో , 20 సూత్రాల పథకం ప్రవేశ పెట్టడమే కాకుండా బ్యాంకులన జాతీయకరణ, రాజభరణాలు రద్దు చేసి ఆదూకున్న ఘనత ఇందిర గాంధీది. సర్దార్ వల్లబాయ్ పటేల్. నిజాం మెడలు వంచి హైద్రాబాద్ సంస్థానాన్ని విముక్తం చేయడంతో పాటు 550 కి పైగా ,సంస్థానాలను దేశంలో విలీనం చేసిన ఉక్కు మనిషి 1948 సెప్టెంబర్ 13 న ఆపరేషన్ పోలో కింద భారత సైన్యం మేజర్ జనరల్ జె.ఎస్.చౌదరి నాయకత్వంలో వేగంగా హైదరాబాద్ వైపునకు మళ్ళింది నిజాం సైన్యం కనీసం పోరాటాన్ని కూడా చూపలేదు కేవలం నాలుగు రోజుల్లో నిజాం ఓటమిని ఒప్పుకొని లొంగిపోయారు. హైద్రాబాద్ రాష్ట్రాన్ని భారత్ లో పటేల్ విలీనం చేయించిన ధీరా శాలి. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ జిల్లా నాయకులు పోషాల వెంకన్నగౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు మరుపట్ల అరుణ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకంతం, ఐనవోలు డైరెక్టర్ గుంటి కుమార స్వామి,ఖీమా నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బచ్చు గంగా ధర రావు,అంగోత్ నాను నాయక్,మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్,తుమ్మల రవీందర్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపెల్లి. యాదగిరి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య ,ల్యాబర్తి,కొత్తపెల్లి, అంబేద్కర్ నగర్ ,ఇల్లంద గ్రామ పార్టీ ల అధ్యక్షులు చిదుముల్ల భాస్కర్,తాళ్ళపెల్లి యాదగిరి గౌడ్,సింగపురం ఎలియాస్,ఎద్దు రాజేంద్ర ప్రసాద్,సుజాత, రజిత రెడ్డి, దేవేంద్ర , మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ బచ్చల స్వామి, బ్రహ్మచారి, మధు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సాయికుమార్, ఉపేందర్,గంగరాజు, లింగా రాజు,పరిశారములు,చిటూరి రాజు, భూక్యా మల్లు నాయక్,ఐత సుధాకర్,తుమ్మల కుమారస్వామి,మంద భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి నాగారం గ్రామంలో రోడ్డు ప్రమాదం

## - విచారణ చేపట్టిన మహేశ్వరం ఎస్సై ప్రసాద్






రంగారెడ్డి జిల్లా/మహేశ్వరం, అక్టోబర్ 31 (ఆకాంక్ష న్యూస్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం దీనిపై మహేశ్వరం ఎస్సై మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. ఉదయం.. ఏడు గంటల నుండి 8 గంటల మధ్యలో.. ఆటో కారు ఢీకొనడం జరిగింది.. దీనిపై మహేశ్వరం ఎస్సై ప్రసాద్ విచారణ చేపట్టాడు.. పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు బూర్గుల రాజు మాట్లాడుతూ.. అతివేగమే ప్రమాదానికి గురిచేసిందని.. గ్రామంలో స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో.. వాహనదారులు స్పీడ్ గా వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని తెలియజేయడం జరిగింది అదేవిధంగా. గ్రామంలో బస్ స్టాప్ దగ్గర.. మహేశ్వరం సైడ్ వెళ్లే.. దారిలో ఆటోలు పార్కు చేయడం జరుగుతుంది అదేవిధంగా శంషాబాద్ వెళ్లే రూటు మార్గాన.. ఆటోలు నిలబెట్టడంతో.. ప్రజలు బస్సు ఎక్కాలంటే.. వాటిని దాటుకొని ముందుకు రావాల్సిన పరిస్థితి వస్తుందని తెలియజేశారు.. అదే క్రమంలో.. వాహనదారులు స్పీడు వెళ్లేటప్పుడు. స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం వలన కొంతమంది బైక్ నుండి కింద పడిపోవడం.. ఇలాంటి యాక్సిడెంట్లు గ్రామంలో ఎక్కువగా అవుతున్నాయని మాజీ వార్డు సభ్యులు బూర్గుల రాజు తెలియజేయడం జరిగింది.

# తెలంగాణలో 8 మంది ఐఏఎస్‌ల బదిలీ - కీలక విభాగాల్లో కొత్త నియామకాలు

EXCLUSIVE NEWS ACS నిత్యం నిఘా మూసివేయలేని కన్ను - నిత్యం నిఘా

హైదరాబాద్, అక్టోబర్ 31 (ఆకాంక్ష న్యూస్): తెలంగాణ ప్రభుత్వంలో ఐఏఎస్ అధికారుల బదిలీలు చోటుచేసుకున్నాయి. మొత్తం 8 మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అభివృద్ధి, సంక్షేమ పథకాల స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీగా సభ్యసాచి ఘోష్ నియమితులయ్యారు. గురుకుల సంక్షేమ కమిషనర్‌గా అనితా రామచంద్రన్, రవాణా శాఖ కమిషనర్‌గా ఇలాంబర్తి బాధ్యతలు స్వీకరించనున్నారు. జీఏడీ పొలిటికల్ ఇంచార్జి సెక్రటరీగా ఈ.శ్రీధర్, ఆయిల్ ఫెడ్ ఎండీగా యాస్మిన్ బాషా నియమితులయ్యారు. మరికొంతమంది అధికారులకు కూడా కొత్త బాధ్యతలు కేటాయించినట్లు ప్రభుత్వం తెలిపింది.



# రూ.3 వేల కోట్ల ఆర్థిక నేరం చేసిన నిందితుడిని రూ.2 కోట్లు తీసుకొని వదిలేసిన టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్‌పై సస్పెండ్

హైదరాబాద్, అక్టోబర్ 31 (ఆకాంక్ష న్యూస్): శ్రీకాంత్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన సీపీ సజ్జనార్ ఆర్థిక నేరస్తుడిని ముంబయిలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకొస్తుండగా, రూ. 2 కోట్ల డీల్ కుదుర్చుకొని వదిలేసిన టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్ నిందితుల నుంచి తీసుకున్న రూ. 2 కోట్లను పైఅధికారులకు ఇచ్చినట్టు ఆరోపణలు శ్రీకాంత్‌తో పాటు అధికారుల పాత్రపై పూర్తి స్థాయిలో దర్యాప్తుకు ఆదేశించిన హైదరాబాద్ సీపీ సజ్జనార్.

# కలెక్టర్ దివాకర టిఎస్ దాన్యం కంట్రోల్ రూమ్ ప్రారంభం





ములుగు జిల్లా, అక్టోబర్ 31 (ఆకాంక్ష న్యూస్): వర్షాకాల సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు కలెక్టర్ ఆవరణలోని డీ సీ ఎస్ వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమును కలెక్టర్ దివాకరటిఎస్ ప్రారంభించారు అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి పాల్గొన్నారు 93 47 41 61 78 ఈ నెంబర్ అందుబాటులో ఉంటుందని రైతులు ఈ నెంబర్ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు

# ఆరోగ్యం

## ఆరోగ్యంగా ఉండాలంటే ఏ టైంలో తినాలి? ఈ సమయంలో తింటే గుండె సేఫ్!



ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దలు చెబుతుంటారు. ముఖ్యంగా కరోనా తర్వాత అందరికీ ఈ విషయం బాగా అర్థం అయింది. ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకునే ఆహారం మెయిన్. మంచి ఆహారం ద్వారా మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అయితే ఆహారంలో పోషక నాణ్యతతో పాటు, తినే సమయం కూడా చాలా ముఖ్యమైనది. సమయానికి తినకపోతే అనేక ఆరోగ్య సమస్యలను ఏరికోరి కొని తెచ్చుకున్నట్లే. కరెక్ట్ టైంకి ఆహారం తీసుకోకపోతే అది గుండె జబ్బులకు కూడా కారణమవుతుందని ఓ అధ్యయనంలో తేలింది. రోజులో మొదటి,చివరి భోజనం ముందుగానే తినడం వల్ల హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చుంట.

తినడానికి బెస్ట్ టైం ఇదే బార్సిలోనా ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ 103,389 మంది మీద ఫ్రాన్స్ లో ఓ అధ్యయనం నిర్వహించింది. ఈ అధ్యయనంలో పాల్గొన్నవారు వారి జీవనశైలి, శారీరక శ్రమతో పాటు వారి రోజువారీ ఆహారం, పానీయాల వినియోగం గురించి కూడా వివరించారు. రోజులో మొదటి భోజనం చేసే సమయాన్ని ఆలస్యం చేసే ప్రతి అదనపు గంట %జుఒణ% ప్రమాదాన్ని పెంచుతుందని ఈ అధ్యయనం తెలిపింది. చివరి భోజనం సమయంలో ఆలస్యం అయిన ప్రతి అదనపు గంట.. సెరెబ్రోవాస్కులర్ వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుందని తెలిపింది. రాత్రి 8 గంటల ముందు భోజనం తినడం కంటే రాత్రి 9 తర్వాత చివరి భోజనం ప్రమాదాన్ని 28 శాతం పెంచుతుంది. ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ ని 8 గంటల కంటే ముందు, నైట్ డిన్నర్ ని కూడా 8 గంటల లోపు తినేయడం మంచిదట. ఈ అధ్యయనం ఆధారంగా మొదటి భోజనం సమయంలో స్థిరమైన పద్ధతిని అవలంబించాలి. చాలామంది పొద్దున్నే బ్రేక్ ఫాస్ట్ చేయకుండా డైరెక్ట్ గా లంచ్ చేసేస్తుంటారు. అయితే బ్రేక్ ఫాస్ట్ దాటవేయడం కంటే ముందుగానే తినడం మంచిది. చివరి భోజనం, రాత్రి ఉపవాసం వ్యవధిని పెంచడం మరింత ప్రయోజనకరంగా ఉంటుందని డాక్టర్లు సలహా ఇస్తున్నారు.

నైట్ షిఫ్ట్ లో ఇలా రాత్రి షిఫ్టులో పని చేస్తున్నప్పుడు ఎప్పుడు తినాలనేది అనే విషయం గురించి చాలామందిలో గందరగోళం ఉంటుంది. ఆకలి స్థాయిలు ఆహార ఎంపికలను ప్రభావితం చేస్తాయి. షిఫ్ట్ ప్రారంభానికి 2-3 గంటల ముందు సమతుల్య భోజనం తీసుకోవాలని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు. ఈ భోజనంలో కొంత ప్రోటీన్,ఫైబర్ ఉండాలి. ప్రోటీన్, ఫైబర్ సంతృప్తిని అందించడమే కాకుండా మిమ్మల్ని శక్తివంతంగా ఉంచుతాయి.

ఎలా ఆరోగ్యంగా ఉండాలి శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి, కీళ్లను ద్రవపదార్థం చేయడానికి,శరీరం నుండి వ్యర్థ పదార్థాలను బయటకు పంపడానికి పుష్కలంగా ద్రవాలు త్రాగాలి. మలబద్ధకాన్ని నివారించడానికి బాగా హైడ్రేటెడ్ గా ఉండటం కూడా చాలా ముఖ్యం. తక్కువ నీరు త్రాగడం ఏకాగ్రత, చురుకుదనం, స్వల్పకాలిక జ్ఞాపకశక్తిపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది.

కెఫిన్

ఈ రోజుల్లో రాత్రి షిఫ్టులలో పనిచేసే వ్యక్తులు కాఫీలు ఎక్కువగా తాగుతుంటారు. కాఫీలో కెఫిన్ ఉంటుంది. ఎక్కువ కెఫిన్ నిద్రపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. నిపుణులు మీ షిఫ్ట్ ముగియడానికి నాలుగు నుండి ఎనిమిది గంటల ముందు కెఫీన్‌కు దూరంగా ఉండాలని సిఫార్సు చేస్తున్నారు. తద్వారా మీరు ఇంటికి వచ్చే సమయానికి కెఫిన్ ప్రభావాలు అరిగిపోతాయి, నిద్రకు అంతరాయం కలిగించవు.

## కందగడ్డ ఫ్రై

కందగడ్డ అనేది దుంప జాతికి చెందిన ఒక కూరగాయ. ఇది మనదేశంలో విస్తృతంగా పండించబడుతుంది. కందగడ్డను అనేక వంటకాల్లో ఉపయోగిస్తారు. కందగడ్డలో అనేక పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. కందగడ్డ.. జీర్ణ సంబంధిత సమస్యలను నివారిస్తుంది,గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది,రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది,బరువు తగ్గడానికి సహాయపడుతుంది,కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది,ఎముకలను బలపరుస్తుంది. కందగడ్డను ఎక్కువగా తినడం వల్ల కడుపు నొప్పి లేదా గ్యాస్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మితంగా తీసుకోవడం మంచిది. కందగడ్డ వేపుడు రుచికరమైన వంటకమే కాకుండా ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలను అందిస్తుంది. కందగడ్డ వేపుడు ఎలా చేసుకోవాలి, దీని తయారీకి ఏమేం పదార్థాలు కావాలో ఇక్కడ చూడండి.



కందగడ్డ వేపుడు తయారీకి కావాల్సిన పదార్థాలు -కందగడ్డ - 500 గ్రాములు -నూనె - వేయించడానికి సరిపడా -ఉప్పు - రుచికి సరిపడా -పసుపు - 1/2 టీ స్పూన్ -కారం - 1 టీ స్పూన్ -ధనియాల పొడి - 1 టీ స్పూన్ -జీలకర్ర పొడి - 1/2 టీ స్పూన్ -అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 టీ స్పూన్ -కరివేపాకు - కొన్ని రెమ్మలు కందగడ్డ వేపుడు తయారీ విధానం -ముందుగా కందగడ్డను శుభ్రంగా కడిగి, తొక్క తీసి, చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. -కట్ చేసిన ముక్కలను ఒక గిన్నెలో వేసి అందులో ఉప్పు, పసుపు వేసి బాగా కలపాలి. -స్టవ్ మీద కుక్కర్ పెట్టి అందులో కందగడ్డ ముక్కలు మరియు కొద్దిగా నీరు వేసి 2-3 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. -ఉడికించిన ముక్కలను నీటిని వడగట్టి చల్లారనివ్వాలి. -ఒక పాన్‌లో నూనె వేసి వేడి చేయాలి. -వేడి నూనెలో కరివేపాకు వేసి వేయించాలి. -తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించాలి. -ఇప్పుడు ఉడికించిన కందగడ్డ ముక్కలు, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, ఉప్పు వేసి బాగా కలపాలి. -ముక్కలు బంగారు రంగు వచ్చే వరకు వేయించి స్టవ్ ఆఫ్ చేసేయండి. -వేడి వేడి కందగడ్డ వేపుడు రెడీ. కందగడ్డ వేపుడులో రకాలు కందగడ్డ వేపుడును వివిధ రకాలుగా తయారు చేయవచ్చు. కొన్ని ప్రసిద్ధ రకాలు ఇక్కడ చూడండి. మసాలా కందగడ్డ వేపుడు.. ఇందులో వివిధ మసాలాలు ఉపయోగిస్తారు. పెరుగు కందగడ్డ వేపుడు..ఇందులో పెరుగు ఉపయోగిస్తారు. వేరుశెనగ కందగడ్డ వేపుడు..ఇందులో వేరుశెనగలు ఉపయోగిస్తారు.

## హెూటల్ స్టైల్ ‘పొడి ఇడ్లీ’ ఇంట్లోనే..



మసాలా ఇడ్లీ, తవా ఇడ్లీ, కారం ఇడ్లీ, ఘీ ఇడ్లీ ఇలా ఎన్నో రకాల ఇడ్లీలు తినే ఉంటారు. కానీ ఎప్పుడైనా హెూటల్ స్టైల్‌లో పొడి ఇడ్లీ ఎప్పుడైనా తిన్నారా? మిగిలిపోయిన ఇడ్లీలతో చేసే ఈ పొడి ఇడ్లీ రుచి అమోఘంగా ఉంటుంది. ఒక్కసారి వాటిపై కొంచెం నెయ్యి తగిలించి తింటే ఆ రుచి ఇంకా వేరే లెవెల్ అని చెప్పుకోవచ్చు. ఇది చదువుతుంటేనే నోట్లో నీళ్లు ఊరుతున్నాయి కదూ. అయితే ఈ ఇడ్లీని ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

పొడి ఇడ్లీ చేయడానికి కావలసిన పదార్థాలు: మిగిలిపోయిన ఇడ్లీలు (చిన్న ముక్కలుగా కోసినవి) నూనె ఆవాలు మినపప్పు కరివేపాకు పప్పుల పొడి (ధాల్, చనాలు మొదలైనవి) సన్నగా తరిగిన కొత్తిమీర రుచికి తగినంత ఉప్పు రుచికి తగినంత కారం

తయారీ విధానం: ముందుగా ఒక పాన్‌ను స్టవ్‌పైన పెట్టుకోవాలి. ఆ పాన్ వేడెక్కిన తరువాత దానిపై నూనె పోసుకోవాలి. నూనె వేడయ్యాక దానిపై ఆవాలు వేసుకోవాలి. ఆ తరువాత మినపప్పు, కరివేపాకులు కూడా వేసుకొని కాసేపు వేయించుకోవాలి. ఇప్పుడు చిన్న చిన్న ముక్కలుగా కోసుకొని పెట్టుకున్న ఇడ్లీలు వేసుకోవాలి. ఇడ్లీలు బాగా ఫ్రై అయ్యాక.. ఆ ఇడ్లీల ఫ్రైతో పప్పుల పొడి, రుచికి తగినంత కారం, రుచికి తగినంత ఉప్పు వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ తరువాత దానిలో సన్నగా తరిగిన కొత్తిమీర వేసుకుంటే పొడి ఇడ్లీ సిద్ధమైనట్లే. వీటిని ఓ ప్లేట్‌లో సర్వ్ చేసుకుంటే ఎంతో రుచికరమైన పొడి ఇడ్లీ సిద్ధమైనట్లే. దీనిపై ఒక్క చుక్క నెయ్యి వేసుకొని తింటే.. నా సామిరంగా నాలుక లాపలపలాడాల్సిందే.

## బరువు తగ్గడంలో గేమ్ ఛేంజర్..’ బీట్ రూట్ సలాడ్’ ఇలా చేసుకోండి






అలియా భట్ బాలీవుడ్ లో ప్రముఖ హీరోయిన్. అందం, అధ్భుత నటనతో మెప్పించే అలియా భట్ శాఖాహారి. అయితే నాన్ వెజ్ ని కొంతకాలం తిని మానేయండంలా కాకుండా చిన్నతనం నుంచే పూర్తిగా శాఖాహారిగా ఉంది. ఓ ఇంటర్వ్యూలో అలియా మాట్లాడుతూ.. తాను జంతు ప్రేమికురాలినని, తనకు జంతువులను చంపి తినడం ఇష్టం లేదని చెప్పింది. వెజిటేరియన్ డైట్ ఆరోగ్యకరమైనదని, పర్యావరణానికి మంచిదని తాను నమ్ముతానని అలియా చెప్పారు.

అలియా భట్ కు ఇష్టమైన ఫుడ్ బీట్ రూట్ సలాడ్. బీట్‌రూట్ తక్కువ కేలరీలు,పోషకాలను కలిగి ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది, ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా ఇది బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. బీట్ రూట్ సలాడ్ ని మీరు కూడా మీ ఇంట్లో తయారు చేయాలనుకుంటున్నారా? అయితే దీని తయారీకి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

బీట్ రూట్ సలాడ్ తయారీకి కావాల్సిన పదార్థాలు -1 బీట్‌రూట్ (ఉడికించి తురిమినది) -1 కప్పు పెరుగు -బ్లాక్ పెప్పర్ -1 టీస్పూన్ చాట్ మసాలా -చిటికెడు కొత్తిమీర తరుగు. -1/4 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్ -ఆవాలు -జీలకర్ర -ఇంగువ -కరివేపాకు బీట్‌రూట్ సలాడ్ తయారీ విధానం -ముందుగా బీట్ రూట్ పైన చెక్కు తీసేసి దాన్ని తరుముకోవాలి. అందులో పెరుగు వేసి బాగా కలపండి. ఇందులోనే బ్లాక్ పెప్పర్, చాట్ మసాలా, కొత్తిమీర తరుగు, ఉప్పు వేసి చెంచాతో కలపాలి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ పెట్టి ఆయిల్ వేసి ఆవాలు,జీలకర్ర వేడి చేయాలి. వేడిని తగ్గించి ఇంగువ వేసి, తర్వాత కరివేపాకు వేసి కలపాలి. -ఇప్పుడు పాన్‌లోని ఈ మొత్తం ఈ మిశ్రమాన్ని పెరుగు,బీట్ రూట్ మిశ్రమంలో వేయండి. మళ్లీ బాగా కలపాలి. బీట్‌రూట్ సలాడ్ రెడీ.

# సినిమా న్యూస్


# జాన్వీ నో రెమ్యూనరేషన్... ఎందుకో తెలుసా?



అతిలోక సుందరి దివంగత శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తోంది. బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయినా కమర్షియల్ హిట్ కొట్టలేక పోయిన జాన్వీ కపూర్‌కి డిమాండ్ మాత్రం తగ్గడం లేదు. స్టార్ కిడ్ కావడంతో పాటు, ఆమెకు ఇండస్ట్రీలో ఉన్న పరిచయాల కారణంగా ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. ఇండస్ట్రీలో అందరితోనూ సన్నిహితంగా ఉండటం, అందరిని గౌరవించడం వంటివి చేయడం ద్వారా జాన్వీ కపూర్ స్టార్ ఫిల్మ్ మేకర్స్ సైతం ఎప్పటికప్పుడు ఎంకరేజ్ చేస్తూ ఆఫర్లు ఇస్తూ ఉంటారు. జాన్వీ కపూర్‌ను ఇండస్ట్రీకి పరిచయం చేసిన కరణ్ జోహార్ ఆమె కెరీర్‌కి ఇప్పటికీ తనవంతు సాయం అన్నట్లుగా నిలుస్తూనే ఉన్నాడు. అందుకే ఆయన బ్యానర్ నుంచి ఎలాంటి ఆఫర్ వచ్చినా, ఆయన సినిమాలకు తన నుంచి ఎలాంటి సాయం కావాల్సి ఉన్నా జాన్వీ కపూర్ ముందు ఉంటుంది. హౌస్‌బౌండ్ సినిమా కోసం జాన్వీ కపూర్... జాన్వీ కపూర్ పలు సందర్భాల్లో ఈ విషయాన్ని చెప్పుకొచ్చింది. కరణ్ జోహార్ నిర్మాణ సంస్థ అయిన ధర్మ ప్రొడక్షన్ హౌస్ తనకు హెూం బ్యానర్ అన్నట్లుగా చెప్పుకొచ్చింది. ధర్మ ప్రొడక్షన్స్ లో జాన్వీ కపూర్ నటించేందుకు ఎప్పుడూ రెడీగా ఉంటుందట. ఈ విషయాన్ని స్వయంగా ఆమెతో పాటు ఆమె సన్నిహితులు చెబుతూ ఉంటారు. ఈ ఏడాది ధర్మ ప్రొడక్షన్స్ నుంచి వచ్చిన హెూమ్ బౌండ్ సినిమాలో జాన్వీ కపూర్ నటించిన విషయం తెల్సిందే. 2025 సంవత్సరంకు గాను భారతదేశం తరపున అధికారికంగా ఆస్కార్ ఎంట్రీని దక్కించుకున్న హెూమ్ బౌండ్ సినిమాలో జాన్వీ కపూర్ నటించడం ద్వారా సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇషాన్ ఖట్టర్, విశాల్ జైత్వాల్ హీరోలుగా నటించిన హెూమ్ బౌండ్ సినిమాను టీం మొత్తం కట్టుబడి పారితోషికం విషయంలో రాజీ పడి చేసినట్లుగా బాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. జాన్వీ కపూర్ పారితోషికం ఎంత..? తాజాగా ఈ విషయం గురించి ధర్మ ప్రొడక్షన్స్ ప్రతినిధి స్వయంగా మాట్లాడుతూ... హెూమ్ బౌండ్ సినిమాలో నటించిన చాలా మంది నటీనటులు, వర్క్ చేసిన సాంకేతిక నిపుణులు తమ పారితోషికంలో కొంత మేరకు మాత్రమే తీసుకున్నారు. ఇది ఒక చిన్న బడ్జెట్‌లో రూపొందించాల్సిన సినిమా అని వారికి తెలుసు. వారు అంతా కూడా సహకరించడం వల్లే ఆ సినిమా ఇలా మీ ముందుకు రాగలిగిందని ఆయన అన్నారు. అంతా తమ పారితోషికంలో కొంత భాగం మాత్రం తీసుకుని నటించడం, వర్క్ చేయడం చేస్తే జాన్వీ కపూర్ మాత్రం ఈ సినిమా కోసం ఒక్క రూపాయి కూడా పారితోషికం తీసుకోలేదు అంది. అంతే కాకుండా సినిమా షూటింగ్ సమయంలో తన స్టాఫ్ కి సైతం ఖర్చులు తానే భరించింది. ధర్మ ప్రొడక్షన్ పై ఆమెకు ఉన్న గౌరవం, అభిమానంతో అలా చేసిందని, పాత్రను ఓన్ చేసుకోవడం వల్లే అలా చేసి ఉంటుందని చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# వయసు పెరగడం వ్యాధిలా భావిస్తున్నారా?




ఒకప్పుడు హీరోయిన్ గా కొనసాగాలంటే? వయసు పరిమితులుండేవి. 40 దాటాక హీరోయిన్ అవకాశాలివ్వడానికి దర్శకులు ముందుకొచ్చే వారు కాదు. వారు రాసిన కథలు..పాత్రలు 30-35 ఏళ్ల మధ్యలో వయసుగల వారినే డిమాండ్ చేసేవి. దీంత ఆ మధ్యలో ఉన్న వారినే తీసుకునేవారు. 40 ఏళ్లు వచ్చాయంటే హీరోయిన్ ఛాన్స్ కష్టంగా కనిపించేది. అయితే నేడు సన్నివేశం మారింది. వయసుతో సంబంధం లేకుండా హీరోయిన్ ఛాన్స్ లు అందుకుం టున్నారు. 50 ఏళ్లు, 60 ఏళ్ల హీరో సరసన 25 ఏళ్ల నటి నటిస్తోంది. ఆ కాంబినేషన్ లో రొమాంటిక్ సన్నివేశాలు డిమాండ్ చేస్తే వాటికి కూడా వెనుకాడటం లేదు. అప్పుడప్పుడు సోషల్ మీడియా వేదికగా విమర్శలు వ్యక్తమైనా? వాటిని పట్టించుకోకుండా పరిశ్రమలు ముందుకెళ్తున్నాయి. హీరోలకు కూతుళ్ల వయసున్న వారితో నటిస్తున్నా? విమర్శ అన్నది కొన్ని రోజులకే పరిమితం. ఆ తర్వాత మళ్లీ మామూలే. ఆ సంగతి పక్కన బెడితే తాజాగా వయసు గురించి మిల్కీ బ్యూటీ తమన్నా ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. నేడు 30 ఏళ్లు వయసున్న మహిళల పట్ల సానుకూల మార్పు కనిపిస్తోందంది. వయసులను దృష్టిలో పెట్టుకుని దర్శకులు పాత్రలు రాయడం సంతోషించ దగ్గ విషయమన్నారు. పరిశ్రమలో వచ్చిన మార్పులతో వయసు సంబంధం లేకుండా కొనసాగవచ్చు అని నమ్ముతున్నానన్నారు. అయితే అయితే కొందరు నటీమణులు మాత్రం వయసు పెరగడాన్ని ఓ వ్యాధిలా భావిస్తున్నారన్నారు. వయసు పెరిగితే ఏదో జరిగిపోతుందని భ్రమపడుతున్నారు. ఆ కారణంగా శరీరంలో ఎన్నో రకాల మార్పులొస్తున్నాయి. వయసు పెరిగింది అన్నది అప్పుడు ఇంకా తెలుస్తుంది. అలా ఎందుకు భయపడుతున్నారో తనకు అర్ధం కాలేదన్నారు. వయసు పెరగడం అన్నది ప్రతీ ఒక్కరి జీవితంలో సహజంగా జరిగే ప్రక్రియ. దాన్ని ఆస్వాదించాలన్నారు. భయపడాల్సిన పని లేదన్నారు. ప్రస్తుతం హీరోయిన్ గా అవకాశాలు పెళ్లైన వారికి ఎక్కువగా వస్తోన్న సంగతి తెలిసిందే. పెళ్లి కాని భామలకంటే పెళ్లైన భామలకే పరిశ్రమలో డిమాండ్ కనిపిస్తోంది. వారైతే యువ హీరోలతో పాటు, సీనియర్ హీరోలకు యాప్ట్ అవుతారు? అన్న కోణంలో మేకర్స్ ఎంపిక చేస్తున్నారు. అప్పటికే నటనపై కొంత అనుభవం కూడా ఉండటంతో మేకర్స్ కు కొన్ని రకాల సన్నివేశాల పరంగా ఇబ్బందులు తప్పుతున్నాయి.

# హీరోయిన్ రేంజ్ లో బాలయ్య కూతురు.. బిగ్ సర్‌ప్రైజ్




నందమూరి ఫ్యామిలీ నుంచి హీరోలు రావడం, ఇండస్ట్రీని ఏలడం కామన్. కానీ, ఆ ఫ్యామిలీ ఆడపడుచులు ఎక్కువగా ప్రొడక్షన్, బిజినెస్ వైపే వెళ్తారనేది అందరికి తెలిసిందే. ఇక నందమూరి బాలకృష్ణ రెండవ కుమార్తె తేజస్విని కూడా ఇప్పటివరకు అదే రూట్‌లో ఉన్నారు. 'అఖండ 2' లాంటి భారీ ప్రాజెక్టులకు నిర్మాతగా వ్యవహరిస్తూ, కెమెరా వెనుకే యాక్టివ్‌గా ఉంటున్నారు. కానీ, ఇప్పుడు ఆమె సడన్‌గా కెమెరా ముందుకొచ్చి అందరికీ పెద్ద సర్‌ప్రైజ్ ఇచ్చారు. మొదటిసారి తేజస్విని ఒక యాడ్ ఫిల్మ్ కోసం స్క్రీన్ మీద కనిపించారు. ప్రముఖ 'సిద్ధార్థ ఫైన్ జ్యువెలర్స్'కు ఆమె బ్రాండ్ అంబాసిడర్‌గా మారారు. ఈ యాడ్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ యాడ్‌లో తేజస్విని లుక్స్, ఆమె స్టైల్, ఎక్స్‌ప్రెషన్స్ చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఇది కేవలం యాడ్‌లా కాకుండా, ఒక కాన్సెప్ట్‌తో కూడిన మినీ మూవీలా ఉండటం విశేషం. డి.యమునా కిషోర్ డైరెక్ట్ చేయగా, సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ దీనికి సంగీతం అందించడం విశేషం. ఇక కాన్సెప్ట్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. యాడ్ మొదట్లో తేజస్విని ఒక మోడ్రన్, స్పోర్టీ గర్ల్‌గా ఇండోర్ రాక్ క్లైంబింగ్ చేస్తూ కనిపిస్తారు. కష్టపడి ఆ గోడను ఎక్కిన ఆమెకు, పైకి వెళ్ళగానే చేతికి ఉన్న పెద్ద డైమండ్ రింగ్ హైలెట్ అవుతుంది. ఆ తర్వాత సీన్ కట్ చేస్తే, ఆ రింగ్ కాస్తా ఒక స్టైలిష్ బ్రేస్‌లెట్‌గా మారి ఆమె చేతికి కనిపిస్తుంది. ఒక లగ్జరీ రాల్స్ రాయిస్ కారులోంచి ఆమె ఒక ప్యాలెస్ లాంటి చోట దిగుతారు. ఇక్కడ ఆమె లుక్ పూర్తిగా మారిపోతుంది. స్పోర్టీ లుక్ నుంచి రాయల్ లుక్‌లోకి ట్రాన్స్‌ఫార్మ్ అవ్వడం మరో హైలెట్. మరో దశలో, ఒక పెళ్లి సందడి, సంగీత్ వాతావరణం కనిపిస్తుంది. ఇక్కడ తేజస్విని రెండు డిఫరెంట్ లుక్స్‌లో అదరగొట్టారు. మొదట, స్టైలిష్ వైట్ లెహంగాలో, డైమండ్ నెక్లెస్‌తో చాలా గ్రేస్‌ఫుల్‌గా డ్యాన్స్ చేస్తారు. ఆ వెంటనే, ఎర్రటి పట్టుచీరలో, పక్కా ట్రెడిషనల్ టెంపుల్ జ్యువెలరీ, వడ్డాణంతో ఎంతో హుందాగా, అందంగా కనిపిస్తారు. నిజానికి, ఆమె కెమెరా ముందు ఇంత కంఫర్టబుల్‌గా ఉండటంలో ఆశ్చర్యం లేదు. నటసార్వభౌమ నందమూరి తారక రామారావు మనవరాలిగా, బాలకృష్ణ కుమార్తెగా.. నటన అనేది ఆమెకు రక్తంలోనే ఉంది. అందుకే, మొదటిసారి కెమెరా ఫేస్ చేసినా, ఏమాత్రం బెరుకు లేకుండా, చాలా క్యూట్ గా, గ్లామర్ గా యాడ్‌ను క్యారీ చేశారు. ఇక సిద్ధార్థ ఫైన్ జ్యువెలర్స్ ఓనర్లు నాగిని ప్రసాద్ వేమూరి, శ్రీమణి మతుకుమిల్లి, శ్రీదుర్గ కాట్రగడ్డ.. తేజస్వినిని అంబాసిడర్‌గా ఎంచుకుని తమ బ్రాండ్‌కు రిచ్ లుక్, క్లాస్ టచ్ ఇచ్చారు. ఇక ఫ్యూచర్‌లో ఆమెకు మరిన్ని బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ ఆఫర్స్ వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.

# రకుల్ రెడ్ హాట్ శారీ లుక్ వైరల్



తనకంటే వయసులో చాలా సీనియర్ అయిన అజయ్ దేవగన్ సరసన నటిస్తోంది రకుల్ ప్రీత్ సింగ్. దేదే ప్యార్ దే సీక్వెల్ (దే దే ప్యార్ దే 2) ఇటీవల నిరంతరం చర్చల్లోకి వస్తోంది. ఈ చిత్రంలోని మొదటి పాట జూమ్ పరాబి తాజాగా విడుదలైంది. ఇందులో అజయ్ దేవగన్, రకుల్ ప్రీత్ సింగ్, యో యో హనీ సింగ్ నటించారు. ఇది రొటీన్ సాంగ్.. కానీ దీనిలో హుక్ స్టెప్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ట్రాక్ లో కవ్వాలి వైబ్స్ ఆకర్షించాయి. ఇక పాటలో నర్తించిన స్టార్లు పాదాలతో వైన్ గ్లాస్ ని ఒలికిపోకుండా కదిలించే సీన్ ఆకట్టుకుంది. విడుదలకు ముందే అభిమానులు ఇలాంటి వాటిని ఆసక్తిగా చూస్తున్నారు. అయితే ఈ పాటలో రకల్, దేవగన్ ల హుక్ స్టెప్ లను మించి రకుల్ గ్లామర్ ఎలివేషన్ కేంద్రక ఆకర్షణగా మారింది. ఎరుపు రంగు కోక రవికెలో రకుల్ ఎంతో అందంగా కవ్విస్తోంది. నాభి అందాలను, మెడ సొగసును ఆవిష్కరిస్తూ రకుల్ క్లాసీ స్టెప్పులతో అదరగొట్టేసింది. ప్రస్తుతం రకుల్ యూనిక్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో సునామీలా దూసుకుపోతోంది. రకుల్ స్వతహాగా ఫిట్‌నెస్ ఫ్రీక్ గనుక, టోన్డ్ అందాలు గుబులు పుట్టిస్తున్నాయి. జూమ్ షరాబి పాటను టి-సిరీస్ - లవ్ ఫిల్మ్స్ సంయుక్తంగా విడుదల చేశాయి. కొందరు మధ్య వయస్కులు నైట్ క్లబ్ లో చేరాక అక్కడ ఎలాంటి రచ్చ చేసారన్నదే ఈ పాట థీమ్.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com